నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


**హాల్‌మార్కింగ్‌లో కేరళ రికార్డు**

కేరళ రాష్ట్రంలోని ఇడుక్కి జిల్లాలో అక్టోబర్ 26న హాల్‌మార్కింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. దీంతో రాష్ట్రం మొత్తం 14 జిల్లాల్లో హాల్‌మార్కింగ్ సెంటర్లను ఏర్పాటు చేసిన దేశంలో మొదటి రాష్ట్రంగా కేరళ నిలిచింది. కేరళ రాష్ట్రంలో ఏడాదికి రూ.లక్ష కోట్ల బంగారం బిజినెస్ జరుగుతుందని కేరళ గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ ట్రెజరర్ ఎస్ అబ్బాస్ నాసర్ వెల్లడించారు.


nipuna
Every Wednesday Free Supplement
22 నవంబర్ 2023
పేజీలు 8


# ప్రభుత్వం చేసే ఏ వ్యయం ద్వారా ఆస్తుల సృష్టి జరుగుతుంది?




**1. కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వ వ్యయం ఎక్కువ భాగం దేనిపై జరుగుతుంది?**
1) రక్షణ 2) వడ్డీ చెల్లింపులు
3) సబ్సిడీలు 4) సామాజిక సేవలు

**2. కింది వాటిని జతపర్చండి.**
ఎ. రెవెన్యూ లోటు 1. మొత్తం వ్యయం, రాబడి అంతరం
బి. కోశ లోటు 2. రెవెన్యూ రాబడి కంటే రెవెన్యూ వ్యయ ఆధిక్యత
సి. ప్రాథమిక లోటు 3. కోశ లోటు నుంచి వడ్డీ చెల్లింపుల మినహాయింపు
డి. బడ్జెట్ లోటు 4. మొత్తం వ్యయం, రెవెన్యూ రాబడులు+ రుణేతర మూలధన రాబడుల మధ్య వ్యత్యాసం
1) ఎ-1, బి-3, సి-4, డి-2
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**3. వ్యయ చరిత్రను మరిచి తయారు చేసే బడ్జెట్‌ను ఏమంటారు?**
1) సంప్రదాయ బడ్జెట్
2) వృద్ధి ఆధార బడ్జెట్
3) జీరో ఆధార బడ్జెట్
4) కాల పరిమితి బడ్జెట్

**4. కింది ప్రవచనాల్లో ఏది తప్పు?**
ఎ. కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన మొదటి ప్రధాని మన్మోహన్ సింగ్
బి. కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ
సి. కేంద్ర బడ్జెట్‌పై తుది నిర్ణయం లోక్‌సభదే
డి. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 112 ప్రకారం వార్షిక ఆదాయ వ్యయాల నివేదిక ప్రవేశపడతారు
1) బి, సి, డి 2) ఎ, డి
3) ఎ 4) ఎ, బి, సి, డి

**5. 1924లో రైల్వే బడ్జెట్, సాధారణ బడ్జెట్ నుంచి వేరు చేశారు. ఆ వేర్పాటుకు సిఫారసు చేసిన కమిటీ కింది వాటిలో ఏది?**
1) నికోలస్ కమిటీ
2) రాబర్ట్‌సన్ కమిటీ
3) మెక్ లిగాన్ కమిటీ
4) ఆక్వర్త్ కమిటీ

**6. స్థూల కోశ లోటులో రెవెన్యూ లోటు నిష్పత్తి పెరగడం దేన్ని తెలుపుతుంది?**
1) పెట్టుబడి పెరుగుదల
2) అప్పు తీసుకున్న నిధులు దిగుమతుల కోసం వాడటంలో పెరుగుదల
3) అప్పు తీసుకున్న నిధులు రుణం ఇవ్వడానికి వాడటం కోసం పెరుగుదల
4) అప్పు తీసుకున్న నిధులు రెవెన్యూ ఉద్దేశం కోసం వాడటంలో పెరుగుదల

**7. ఎఫ్ఆర్‌బీఎం చట్టం లక్ష్యం దేన్ని వృద్ధి చేయడం?**
1) కోశ క్రమశిక్షణ
2) సహకార ఫెడరలిజం
3) ద్రవ్యోల్బణ నియంత్రణ
4) ఫెడరల్ విత్తం

**8. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. రైల్వే బడ్జెట్‌ను భారతదేశంలో 92 సార్లు పార్లమెంటులో ప్రవేశపెట్టారు
బి. స్వతంత్ర భారతదేశపు మొదటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముగం శెట్టి
సి. భారతదేశంలో ఎక్కువ సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్
డి. భారతదేశంలో కాగితపు రహిత బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
1) ఎ, డి 2) బి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

**9. భారతదేశ కోశ విధాన ప్రధాన లక్ష్యాలు ఆర్థిక వృద్ధి, న్యాయమైన పంపిణీ, ....?**
1) అభిలషణీయమైన వనరుల కేటాయింపు
2) ధరల స్థిరీకరణ 3) పూర్తి ఉద్యోగిత
4) అసమానతల తగ్గింపు

**10. సమాఖ్య ఆర్థిక వ్యవస్థలో బడ్జెట్ ప్రకారం ఒక రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ ఆదాయ ఖాతాలో ఉండేవి?**
1) సొంత పన్నులు, పన్నేతర రెవెన్యూ
2) కేంద్ర పన్నుల్లో వాటా
3) సహాయార్థం మంజూరు
4) పైవన్నీ

**11. 2022-23 బడ్జెట్‌లో 'రూపాయి రాక' అధికంగా దేని నుంచి లభిస్తుంది?**
1) కార్పొరేట్ పన్ను
2) ఆదాయ పన్ను
3) వస్తు సేవల పన్ను (జీఎస్టీ)
4) కేంద్ర ఎక్సైజ్ సుంకం

**12. విదేశాల నుంచి తీసుకునే రుణాలు?**
1) రెవెన్యూ వ్యయం
2) మూలధన వ్యయం
3) 1, 2 4) ఏదీకాదు

**13. 2017-18 ఆర్థిక సంవత్సరం నుంచి బడ్జెట్‌లో వచ్చిన మార్పులు కింది వాటిలో ఏవి?**
ఎ. బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 28 నుంచి ఫిబ్రవరి 1కి మార్పు
బి. రైల్వే బడ్జెట్‌ను కేంద్ర బడ్జెట్‌లో విలీనం
సి. కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల వర్గీకరణ స్థానంలో మూలధన, రెవెన్యూ వ్యయాలుగా మార్పు చేసి ప్రవేశ పెట్టింది
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

**14. 2023-24 బడ్జెట్ ప్రకారం కేంద్ర పన్నుల్లో తెలంగాణకు ఎన్ని కోట్లు కేటాయించారు?**
1) రూ.43,338 కోట్లు
2) రూ.29,429 కోట్లు
3) రూ.21,470 కోట్లు
4) రూ.45,338 కోట్లు

**15. 2023-24 బడ్జెట్ ప్రకారం వివిధ రకాల లోటు, వాటి శాతాలతో జతపర్చండి?**
ఎ. రెవెన్యూ లోటు 1. 2.9 శాతం
బి. ప్రభావిత రెవెన్యూ లోటు 2. 1.7 శాతం
సి. ద్రవ్య లోటు 3. 5.9 శాతం
డి. ప్రాథమిక లోటు 4. 2.3 శాతం
1) ఎ-2, బి-1, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-1, బి-3, సి-2, డి-4

**16. 2023-24 బడ్జెట్‌లో సరైనవి గుర్తించండి?**
ఎ. కేంద్ర బడ్జెట్ మొత్తం విలువ- రూ.45,03,09 కోట్లు
బి. చిరుధాన్యాల అభివృద్ధి కోసం 'శ్రీ అన్న' పథకం ప్రకటన
సి. జాతీయ ఉపాధి హామీ పథకానికి- రూ.60,000 కోట్ల కేటాయింపు
డి. కృత్రిమ ఎరువుల వాడకాన్ని తగ్గించడం కోసం పీఎం ప్రణామ్ పథకం ప్రకటన
1) ఎ, సి 2) బి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

**17. ఇండియా బడ్జెట్ 2023-24 ప్రకారం అమృతకాలంలో కేంద్రం ప్రాధాన్యం ఇచ్చిన 7 అంశాలను సప్తర్షిగా పేర్కొన్నారు. వీటి లోని 7 అంశాలేవి?**
ఎ. సామర్థ్యాల వెలికితీత
బి. హరిత వృద్ధి సి. సమ్మిళిత అభివృద్ధి
డి. యువశక్తి ఇ. మౌలిక సదుపాయాలు
ఎఫ్. చిట్టచివరి వ్యక్తి లబ్ధి
జి. ఆర్థిక రంగం బలోపేతం
హెచ్. గృహం ఐ. విద్యుత్
1) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్, జి
2) ఎ, హెచ్, ఐ
3) బి, ఇ, ఎఫ్, జి
4) ఎ, డి, హెచ్, ఐ

**18. పురాతన శాసనాలను డిజిటల్ రూపంలో భద్రపరిచేందుకు ఏ వ్యవస్థను ఏర్పాటు చేశామని 2023-24 బడ్జెట్‌లో ప్రకటన చేశారు?**
1) భారత్ పురాతన్ 2) భరతరత్న
3) భారత్‌శ్రీ 4) భారత్ అభిలాష్

**19. ఎఫ్ఆర్‌బీఎం చట్టాన్ని పునఃసమీక్ష చేయడానికి ఏర్పాటు చేసిన ప్యానెల్ (కమిటీ)కు అధ్యక్షునిగా ఎవరు ఉన్నారు?**
1) ఎన్‌కే సింగ్ 2) ఉర్జిత్ పటేల్
3) సుమిత్ బోస్ 4) రాబిన్ రాయ్

**20. లోక్‌సభలో భారత ప్రభుత్వ బడ్జెట్ సాయంత్రం 5:30కి ప్రవేశపెట్టే సంప్రదాయం ఉండేది. ఏ సంవత్సరంలో బడ్జెట్ ప్రవేశపెట్టే సమయాన్ని ఉదయం 11 గంటలకు మార్చారు?**
1) 1999 2) 2000
3) 2010 4) 2001

**21. భారత ప్రభుత్వపు కోశపరమైన లోటు కింది దేనికి దగ్గరగా ఉంటుంది?**
1) రెవెన్యూ జమ ల కంటే రెవెన్యూ ఖర్చు ఎంత అధికంగా ఉంటుందో అంత
2) ఒక ఆర్థిక సంవత్సరంలో వడ్డీపై తీసుకొన్న అప్పులు
3) పన్నుల నుంచి వచ్చే ఆదాయం కంటే రెవెన్యూ, క్యాపిటల్ ఖర్చు ఎంత అధికమో అంత
4) ఆర్థిక సంవత్సర అంతానికి పేరుకున్న ప్రభుత్వ (పబ్లిక్) అప్పులు

**22. తెలంగాణ రాష్ట్రానికి పన్నుల రాబడిని (2018-21) ఆధారం చేసుకొని అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. రాష్ట్ర పన్నుల రాబడి
బి. రాష్ట్ర పన్నేతర రాబడి
సి. కేంద్ర పన్నుల వాటా
డి. సహాయార్థం మంజూరు (గ్రాంట్స్)
1) బి, సి, డి, ఎ 2) ఎ, బి, డి, సి
3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, బి, డి

**23. రాష్ట్రాల బడ్జెట్‌లో అభివృద్ధి వ్యయం కోసం ఎక్కువ వాటా కలిగిన రాష్ట్రాలకు అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. తెలంగాణ బి. ఒడిశా
సి. ఛత్తీస్‌గఢ్ డి. కర్ణాటక
1) ఎ, బి, సి, డి 2) బి, ఎ, సి, డి
3) ఎ, సి, డి, బి 4) బి, సి, డి, ఎ

**24. తెలంగాణ రాష్ట్ర 2023-24 బడ్జెట్‌కు సంబంధించి సరైనవి ఏవి?**
ఎ. రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు 2023, ఫిబ్రవరి 6న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు
బి. మొత్తం బడ్జెట్ రూ.2,90,366 కోట్లు
సి. బడ్జెట్‌లో అత్యధిక ఆదాయం పన్నుల రూపంలో వస్తుందని ప్రకటించారు
1) ఎ, బి 2) బి
3) ఎ, బి, సి 4) బి, సి

**25. కింది వాటిలో ప్రభుత్వం చేసే ఏ రకమైన వ్యయం ద్వారా ఆస్తుల సృష్టి జరుగుతుంది?**
1) ఆదాయ వ్యయం
2) మూలధన వ్యయం
3) 1, 2 4) ఏదీకాదు

**26. కింది వాటిలో సరైనది ఏది?**
1) కోశ లోటు- జీడీపీ
2) ప్రాథమిక లోటు- ద్రవ్య సప్లయ్
3) బడ్జెట్ లోటు- రెవెన్యూ వ్యయం, రెవెన్యూ రాబడి
4) మానిటైజ్డ్ డెఫిసిట్- వడ్డీ చెల్లింపులు

**27. ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణల ద్వారా వచ్చిన రాబడి బడ్జెట్‌లో ఏ భాగానికి చెందుతుంది?**
1) రెవెన్యూ రాబడులు
2) పన్నేతర రాబడులు
3) రుణ మూలధన రాబడులు
4) రుణేతర మూలధన రాబడులు

**28. కేంద్ర ప్రభుత్వ రాబడులు, స్వీకరించిన రుణాలు, పాత రుణాల వసూళ్లు దేనికి చేరుతాయి?**
1) భారత సంఘటిత నిధి
2) అసంఘటిత నిధి
3) భారత ప్రభుత్వ ఖాతా
4) ప్రధాన మంత్రి రిలీఫ్ ఫండ్

**29. రాష్ట్ర రెవెన్యూ వ్యయాల్లో అత్యధిక వాటాలు నమోదైన వరుస క్రమాన్ని గుర్తించండి?**
ఎ. సాధారణ సేవలపై వ్యయాలు
బి. ఆర్థిక సేవలపై వ్యయాలు
సి. సామాజిక సేవలపై వ్యయాలు
1) ఎ, బి, సి 2) సి, బి, ఎ
3) ఎ, సి, బి 4) బి, సి, ఎ

**30. 2018-21 సగటు తలసరి ఆదాయ రాబడికి సంబంధించి దేశంలో అత్యధికంగా ఉన్న మూడు వరుస రాష్ట్రాలను గుర్తించండి?**
1) తెలంగాణ, గోవా, కేరళ
2) గోవా, కేరళ, తెలంగాణ
3) గోవా, తెలంగాణ, కేరళ
4) కేరళ, తెలంగాణ, గోవా

**31. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. 2022-23 సంవత్సరానికి అంచనావేసిన రాష్ట్ర రెవెన్యూ మిగులు- రూ.3775 కోట్లు
బి. 2023-24 సంవత్సరానికి అంచనావేసిన రాష్ట్ర రెవెన్యూ మిగులు- రూ.4,881 కోట్లు
సి. రాష్ట్ర ప్రభుత్వం 2022-23లో ఎఫ్ఆర్‌బీఎం ప్రకారం మొత్తం జీఎస్‌డీపీలో కోశ లోటు 4 శాతం కంటే మించకూడదని లక్ష్యంగా పెట్టుకుంది
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, సి 4) ఏదీకాదు

**31. ఎకనామిక్ సర్వే 2022-23 ప్రకారం ఆరోగ్య రంగంపై ఆర్థిక సంవత్సరం 2023లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యయం?**
1) జీడీపీలో 3.1 శాతం
2) జీడీపీలో 2.1 శాతం
3) జీడీపీలో 3.4 శాతం
4) జీడీపీలో 2.5 శాతం

**33. భారత ఆర్థిక వ్యవస్థ 2020-21కు సంబంధించి కింది వాటిలో నిజమైనదేది?**
1) ఆర్థిక వ్యవస్థ V ఆకారంలో కోలుకున్నది
2) సేవారంగం ధనాత్మక వృద్ధిని నమోదు చేసింది
3) దిగుమతుల్లో తరుగుదల, ఎగుమతుల్లో తరుగుదల కంటే తక్కువగా ఉంది
4) దిగుమతుల్లో పెరుగుదల, ఎగుమతుల్లో పెరుగుదల కంటే ఎక్కువగా ఉంది

**34. కనిష్ఠ ప్రత్యామ్నాయ పన్ను దేనిపై విధిస్తారు?**
1) సినీ పరిశ్రమ
2) మూలధనంపై ఆదాయం
3) శూన్య పన్ను కంపెనీలు
4) ప్రొఫెషనల్స్

**35. కేంద్ర ప్రభుత్వం ఏ పన్నును విధించి, వసూలు చేసి వాటిని సంపూర్తిగా రాష్ట్రాలకు కేటాయిస్తుంది?**
1) రైల్వే చార్జీలు 2) స్టాంప్ డ్యూటీ
3) సేల్స్ ట్యాక్స్ 4) కార్పొరేషన్ పన్ను

**36. అసమానతలు తగ్గించేందుకు ప్రభుత్వం ఏ పన్ను విధానాన్ని అవలంబిస్తుంది?**
1) అనుపాత పన్ను విధానం
2) పురోగామి పన్ను విధానం
3) తిరోగామి పన్ను విధానం
4) డిగ్రెసివ్ పన్ను విధానం

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-2, | 3-3, | 4-3, |
| 5-4, | 6-4, | 7-1, | 8-4, |
| 9-2, | 10-4, | 11-3, | 12-3, |
| 13-1, | 14-3, | 15-2, | 16-4, |
| 17-1, | 18-3, | 19-1, | 20-1, |
| 21-2, | 22-3, | 23-1, | 24-3, |
| 25-2, | 26-1, | 27-4, | 28-1, |
| 29-2, | 30-3, | 31-1, | 32-2, |
| 33-1, | 34-3, | 35-2, | 36-2. |


పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్


